శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023

ముస్లిం పేద పిల్లల ఉన్నత విద్యపై జనసేన ప్రత్యేక దృష్టి

పాలకులు ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు

జనసేన పార్టీ ఇఫ్తార్ విందులో పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు

హైదరాబాద్ లో ఘనంగా జనసేన పార్టీ ఇఫ్తార్ విందు

హైదరాబాద్, భవిష్యత్తులో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు పేర్కొన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఎక్కువ మంది పేదలుగానే మిగిలిపోయారని, గత పాలకులు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప వాళ్ల అభివృద్ధికి కృషి చేయలేదని అన్నారు. ముస్లిం పేదల పిల్లల ఉన్నత విద్యపై ప్రత్యేక దృష్టి పెడుతుందని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాగబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ "జనసేన పార్టీకి అన్ని కులాలు, అన్ని మతాలు సమానమే. చిన్నప్పుడు మేము ఒక ముస్లిం సోదరుడి ఇంట్లో అద్దెకు ఉండేవాళ్లం. మా ఇంటికి పక్కనే మసీదు ఉండేది. వాళ్లు మాపై చూపించిన ప్రేమ ఇప్పటికీ మరిచిపోలేనిది. ఇస్లాం విద్య, ధార్మిక సంస్థల ప్రార్థన స్థలాలకు మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూపాయలు 25 లక్షలు విరాళంగా ఇవ్వడం చాలా సంతోషంగా అనిపించింది. అధికారంలోకి వచ్చాక చేస్తామని కాకుండా ముందే వాళ్ల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సాయం చేయడం గర్వించదగ్గ విషయం. పవన్ కళ్యాణ్ మాటలు చెప్పే మనిషి కాదు చేతల్లో చూపించే మనిషి. ముస్లింలకు ఎంత వరకు సేవ చేయాలో అంతవరకు ఆయన చేస్తారు" అన్నారు.

* మత సామరస్యాన్ని పెంచేందుకే ఇఫ్తార్: అర్హం ఖాన్

పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ మాట్లాడుతూ " మత సామరస్యానికి, ప్రజల్లో సోదరభావం పెంచడానికి పవన్ కళ్యాణ్ ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఆయనకు అన్ని కులాలు, మతాలు సమానమే. మిగతా పొలిటికల్ పార్టీల్లాగా ఇది పొలిటికల్ ఇఫ్తారు కాదు. సోదర భావాన్ని, మత సామరస్యాన్ని సమాజంలో మరింత పెంచడానికి ఏర్పాటు చేసిన విందు" అన్నారు.

* పేదవాడి ఆకలి తీర్చడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం : సిరాజ్ ఉర్ రెహ్మాన్

ఇస్లాం ధార్మిక ఉపన్యాసకులు మహ్మద్ సిరాజ్ ఉర్ రెహ్మాన్ మాట్లాడుతూ "పేదవాడి ఆకలి, దప్పికల బాధలను తెలుసుకోవడమే పవిత్ర రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశం. ఈ పవిత్ర మాసంలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఆవిర్భవించింది. ప్రపంచంలో ఏ దేశంలో లేని మత సామరస్యం మన దేశంలో ఉంది. అదే మన దేశం గొప్పతనం. ఏ పవిత్ర గ్రంథమైనా చెప్పేది ఒక్కటే... మనుషుల మధ్య సోదర భావాన్ని పెంపొందించి, ఆత్మీయత, సుహృద్భావంతో బతికేలా చేస్తోంద"ని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్, అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్, పార్టీ నేతలు ముకరం చాంద్, సయ్యద్ సాదిక్, మీర్జా ఆబిద్, అర్షద్, కూసంపూడి శ్రీనివాస్, యాతం నగేష్, లక్షణ్ గౌడ్, దామోదర్ రెడ్డి, నటుడు హైపర్ ఆది, ముస్లిం సోదరులు మరియు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్లు, తెలంగాణలో ఉమ్మడి జిల్లాలో ఉన్న జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023



నాగబాబుతో 'బత్తుల' మర్యాదపూర్వక భేటీ

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పిఏసి సభ్యులు నాగబాబుని గౌరవపూర్వకంగా కలిసి రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ, అప్పుడప్పుడు ఎంతో గంభీరంగా ఉంటూ తమ్మునికి(సేనాని) రక్షణ కవచంలా ఉంటూ, వర్తమాన రాజకీయాలు, సామాజిక అంశాలను వాటి తాలూకా నేపథ్యాలను చారిత్రాక కోణాలను వాస్తవిక దృక్పథంతో అవగాహన పరుచుకుంటూ జనసేన శ్రేణులకు రాజకీయ విలువలను, లక్ష్యాలను బోధిస్తూ సందర్భాన్ని బట్టి ప్రత్యర్థులకు ఛలోక్తులు, పంచ్ లు విసురుతూ, విభిన్నమైన వ్యక్తిత్వంతో రాజకీయాల్లో తనదైన ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న మోగాబ్రదర్ నాగబాబుని హైదరాబాదులో వారి ఆఫీసునందు రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పిఏసి సభ్యులుగా పార్టీకి సేవలు అందిస్తూ, ఇటీవలే జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియపరుస్తూ పార్టీకి వారు చేస్తున్న విశేషమైన సేవలకుగాను చిరుసత్కారం అందజేస్తూ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీలో జాయిన్ అయి 300 రోజులు అయిన సందర్భంగా మరియు జనహితమే తన అభిమతంగా నియోజవర్గ ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టనష్టాల్లో తోడుగా ఉంటూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో అభివృద్ధి పరచి, తద్వారా జనసేన పార్టీని నియోజకవర్గ ప్రజలకు చేరువ చేయాలనే సదుద్దేశంతో తలపెట్టిన "జనం కోసం జనసేన" "మహాపాదయాత్ర" ఇటీవలే విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలానే నియోజకవర్గంలో పలు సందర్భాల్లో ప్రజాసమస్యలపై చేసిన అనేక పోరాటాలు, అనేక కష్టాల్లో బాధల్లో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకున్న తీరు, పలు సందర్భంలో బాధిత, పీడిత కుటుంబ సభ్యులకు అందించిన ఆర్థిక సహాయ సహకారాలు క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని అభివృద్ధి పరిచిన తీరు ఇతర పార్టీలకు చెందిన నేతలను, కార్యకర్తలను జనసేన వైపు ఆకర్షించేలా చేసి జనసేన పార్టీలో జాయిన్ చేసిన వివరాలు ఇలా అనేక పార్టీ అభివృద్ధి విషయాలతో కూడిన (ముద్రించిన) పుస్తకమును ఈ సందర్భంగా నాగబాబుకి బత్తుల బాలరామకృష్ణ బహుకరించారు. బత్తుల బలరామకృష్ణ నియోజకవర్గ క్షేత్రస్థాయిలో చేస్తున్న కార్యక్రమాలకు నాగబాబు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన శ్రేణులు సమన్వయంతో వ్యవహరిస్తూ, సమిష్టిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలను, రాబోవు ఎన్నికలకు ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి వ్యూహాలను దిశానిర్దేశం చేశారు.

కుమారపురంలో దళితవాడలో జనచైతన్యం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, తమ జీవితకాలపు వేకువ క్షణాలను, సమ సమాజ నిర్మాణం కోసం, సమాజ చైతన్యం కోసం, ధారపోసిన మహనీయులు అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వారి ఆశయాలకు ఆచరణ రూపం మన జనసేన సిద్ధాంతం. కులాలను కలిపే ఆలోచన విధానం. ఈ సిద్ధాంతమే స్ఫూర్తిగా తీసుకున్న నియోజకవర్గ దళిత నాయకులు జనసేన పార్టీ రూరల్ మండల నాయకులు అయిన వాకపల్లి సూర్య ప్రకాష్ తన తోటి పవన్ కళ్యాణ్ అభిమానులైన చైతన్యవంతమైన దళిత యువతను జనసేన పార్టీ బలోపేతంలో భగం అయ్యేందుకు రేపటి గెలుపులో భాగస్వామ్యం చేసేందుకు సంకల్పించి రూరల్ మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహోన్నత కార్యక్రమం దళితవాడలో జనచైతన్యం మంగళవారం కుమారపురం గ్రామం నందు నిర్వహించడం జరిగినది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి తోలేటి శిరీష సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కుమారపురం జనసేన నాయకులు అయిన వాసంశెట్టి రాజేశ్వరరావు, తాటికాయలు ప్రసాదు, బావిశెట్టి రామకృష్ణ, సాధనాల రాజా, తాటికాయల సింగయ్య, కుశల గణేష్ ఆధ్వర్యంలో కొనసాగి స్థానిక భీమ్ యువత సహకారంతో విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఘననివాళులు అర్పించిన జనసేన నాయకులు, స్థానిక యువ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందించిన తదనంతరం పవన్ కళ్యాణ్ అభిమానులైన దళిత యువకులతో సమావేశం అయ్యారు. దళిత నాయకులు వేమగిరి ధర్మరాజు, మర్రి రాజు (ఎక్స్ సర్పంచ్), నొక్కు చిరంజీవి, ఈరుగుల నాగేశ్వరరావు, మర్రి సురేంద్ర, బొడ్డు ప్రభాకర్, మర్రి రవి లు పాల్గొన్న ఈ సమావేశంలో రూరల్ మండలం నాయకులు అయిన రామిశెట్టి సూరిబాబు, తమ్మనబోయిన సుదర్శన్ మరియు గెంజి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

వివోఏ ల సమ్మెకు జనసేన యువజన నాయకుల సంఘీభావం

శతఘ్ని న్యూస్: కొత్తగూడెం నియోజకవర్గం: పాల్వంచ జనసేన యువజన నాయకుల ఆధ్వర్యంలో వివోఏ ల నెలసరి జీతభత్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. వివోఏలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, వివోఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ట్యాబులు ఇవ్వాలని, ఆన్లైన్ రిపోర్ట్ లు చేయమని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని, వివోఏ జీతాలు వారి ఎకౌంట్లోనే వేయాలని, అభయ హస్తం డబ్బులు పొదుపు సంఘాలకు ఇవ్వాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివోఏలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా బుధవారం ఉదయం జనసేన పార్టీ యువజన నాయకుల తరుపున సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, ఓలపల్లి రాంబాబు, ఎం.బ్రహ్మం, మార్గం సందీప్, నరం దాస్ వెంకటేశ్వర్లు, ఎస్.కె ఖాసీం, పి. బాలాజీ, ప్రహర్షిత్, ఎం. ప్రసాద్, రామకృష్ణ, సంపత్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మట్ట రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఐ పోలవరం మండలం మురమళ్ళ పితాని వారి పాలెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన జనసేన క్రియాశీలక కార్యకర్త మట్ట రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జక్కంశెట్టి బాలకృష్ణ, సలాది రాజా, వాసంశెట్టి బాబ్జి, మట్ట ఏసు, గంజా యేసు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధవటం ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళల్లో డాక్టర్లను నియమించాలి.. జనసేన వినతిపత్రం

శతఘ్ని న్యూస్: సిద్ధవటం ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళల్లో డాక్టర్లను నియమించాలని అలాగే గైనకాలజిస్ట్ ను నియమించాలని జనసేన పార్టీ సిద్ధవటం మండల ఇంచార్జ్ కొట్టే రాజేష్ బుదవారం డి.సి.హెచ్.ఎస్ శ్రీవాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిద్ధవటం పేద ప్రజలు రాత్రివేళ డాక్టర్లు లేక ఇబ్బంది పడుతున్నారని, గర్భవతి అయిన మహిళలు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవాలని వెంటనే డాక్టర్లు నియమించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు కోనేటి హరి, వెంకటేష్ సునీల్ పాల్గొనడం జరిగింది.

విఓఏలకు మద్ధతు తెలిపిన సుంకెట మహేష్ బాబు

శతఘ్ని న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ విఓఏలకు కనీస వేతనం ఇవ్వాలని, ఐడి కార్డులు, ఉద్యోగ భద్రత, అర్హులైన విఓఏలకు సీసీలుగా గుర్తించాలని తదితర డిమాండ్లను సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ జిల్లా భైంసాలో ఎంపిడిఓ కార్యాలయంలో ముందర సమ్మె చేస్తున్న విఓఏలకు మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు మాట్లాడడం జరిగింది.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023

దశాబ్దాల చరిత్ర కలిగిన సెయింట్ జోసఫ్ స్కూలు ను ఎలా మూసేస్తారు

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ: జగన్ మామయ్యా.. మా స్కూలు మాకు కావాలి మామయ్యా.. మీ జీవోలు మాకు వద్దు మామయ్యా.. అంటూ సెయింట్ జోసెఫ్ పిల్లలు తల్లిదండ్రులతో స్కూలు వద్ద నిరసన జరిపి.. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు, డియిఓ కు అర్జీ ఇచ్చారు. నెల్లూరు సిటీ స్థానిక సెయింట్ జోసఫ్స్ విద్యాసంస్థలు ఈ సంవత్సరం నుంచి మూసివేస్తారనీ, మీరు వేరే స్కూల్ చూసు కోవాల్సిందిగా నిర్వాహకులు తెలుపడంతో....దాదాపు 150 మంది విద్యార్థులు చదువుతున్న తల్లిదండ్రులు మూసి వేయడానికి ఒప్పుకోమని ప్రభుత్వం ప్రభుత్వ చర్యలు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ.. ఎయిడెడ్ స్కూల్ అభివృద్ధి గమనించడానికి వేసిన కమిటీ నిర్ధారించిన మూడు విషయాల్లో మొదటిది హ్యాండ్ ఓవర్ చేసుకోవటం.. రెండవ విధానం స్కూల్లను మోసివేసి టీచర్లను గవర్నమెంట్ హ్యాండ్ ఓవర్ చేసే విధానాలనే ఎన్నుకుంటున్నారు కానీ.. యధావిధిగా కొనసాగించేందుకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైంది. నెల్లూరు సిటీ స్లమ్స్ లో ఉండే పేదలకు ఎంతోమందికి ఉచిత విద్యను అందించిన ఈ స్కూల్స్ మూసి వేయడం దారుణం.. స్థానిక ఎమ్మెల్యే సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ గారు ఈ విషయం లో వేడుక చూస్తున్నట్లుగా ఉన్నారు. ఈ ప్రాంతంలో గవర్నమెంట్ స్కూల్ ఏది? ఆల్టర్నేట్ లేకపోవడంతో వారందరూ వీధిని పడే పరిస్థితి ఉంది. సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ నెల్లూరు హెరిటేజ్ వంటివి వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. స్కూల్ ని మూసి వేయడానికి కూడా ఒక ప్రణాళిక ఉంది కొత్త అడ్మిషన్ క్లోజ్ చేసి, ఎవరైతే చదువుతున్నారో వాళ్ళ విద్య పూర్తి అయిపోయేదాకా వెయిట్ చేయడం లేకపోతే వాళ్ళని వేరే స్కూల్ కి ఎండర్స్ చేయడం చేయాలి. అంతంత మాత్రం తెలివిగల ఈ తల్లిదండ్రులు అంత దూరం పోలేరు. ఎవరికి కూడా బయట ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు కట్టే స్తోమత లేదు, దగ్గర్లో గవర్నమెంట్ స్కూల్ లేదు.. విషయం కలెక్టర్, డీఈఓ గారి దృష్టికి తీసుకెళ్లి స్కూల్ తీయకుండా ఉండేందుకు మా శక్తి మంచం లేకుండా కృషి చేస్తామని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లల తల్లిదండ్రులతోపాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సుధీర్ బద్దెపూడి, మౌనేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, బన్నీ, వర, ఇబ్రహీం, నారాయణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు ఘనంగా వీడ్కోలు పలికిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఏడాది పాటు దిగ్విజయంగా సేవలు అందించి బదిలీపై వెళ్లిన జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు జనసేన పార్టీ నాయకులు ఘనంగా వీడ్కోలు చెబుతూ.. కలెక్టర్ గా మళ్లీ మా జిల్లాకు రండి అని కోరారు. మంగళవారం రాత్రి విశాఖపట్నం బదిలీపై వెళ్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ కు జనసేన పార్టీ జిల్లా నాయకులు గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, రౌతు బాలాజీ నాయుడు, వెల్లంకి వెంకటేష్ తదితరులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావం కలిగిన అధికారులు అరుదుగా కనిపిస్తారన్నారు. జాయింట్ కలెక్టర్ జిల్లాకు అందించిన సేవలు అమోఘం అన్నారు. కార్యాలయంలో గాని క్షేత్రస్థాయిలో గాని ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి మార్గాలు వెతికి చర్యలు చేపట్టిన ఘనత దక్కించుకున్నారన్నారు. ఏడాది కాలంలోనే జిల్లా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న అరుదైన వ్యక్తిగా కొనియాడారు. ప్రతీ సోమవారం జరిగే గ్రీవెన్స్ తో పాటు కార్యాలయ వేళల్లో కూడా పని ఒత్తిడిలో ఉన్న ఎవరు ఏ సమస్య పరిష్కారం కోసం వచ్చినా.. వారిని సాదరంగా ఆహ్వానించి, సమస్య వివరంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టే ఘనత దక్కించుకున్నారన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం సేకరణ, భూముల రీ సర్వే, బిల్లులు చెల్లింపులు, భూ తగాదాలు తదితరు వాటిపై చూపిన చొరవ మరువలేదన్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ చెప్పే సమస్యలను ఓపిగ్గావిని వాటి పరిష్కారానికి కృషిచేసి ప్రజలకు న్యాయం చేశారన్నారు. కాబట్టి పార్వతీపురం మన్యం జిల్లాకు ఇంకా ఆనంద్ సేవలు అవసరమని జిల్లా కలెక్టర్ గా మళ్లీ పార్వతీపురం మన్యం జిల్లాకు రావాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ జనసేన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ జిల్లాలో పనిచేయటం ఆనందంగా ఉందని, జిల్లా ప్రజలు తనను ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ కు దుస్సాలుగా కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023

అనుశ్రీ ఆధ్వర్యంలో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: రాజమండ్రి సిటీ, స్థానిక ఏవిఏ రోడ్డు రామాలయం సెంటర్ రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో "జనంలోకి జనసేన" కార్యక్రమం జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన సిటీ ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి సత్యనారాయణని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అక్కడ నుంచి జనంలోకి జనసేన కార్యక్రమం కొనసాగించడం జరిగింది. రాజమండ్రి సిటీ పరిసర ప్రాంతాలు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి భరోసా ఇవ్వడంతో మంచి విశేషస్పందన వచ్చింది. సత్యనారాయణ ప్రతి షాపుకు మరియు ఇళ్లకుకు వెళ్లి కరపత్రాలు పంచుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు ఆశయాలు ప్రజలకు తెలియజేస్తూ జనంలోకి జనసేన అనే కార్యక్రమం కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న దోపిడీని ప్రజల తరపున ప్రశ్నించడం జరిగింది. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, ఇబ్బందులు, వారి సమస్యలు తెలుసుకుంటూ ఈ కష్టాలు కొన్ని రోజులు మాత్రమే ఉంటాయి అని, త్వరలో మన ప్రభుత్వం రాబోతుందని ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా ఆయన యాత్ర సాగింది. అదేవిధంగా ఎండలో చాలా తీవ్రతంగా ఉండడం వల్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు మా జనసేన పార్టీ మజ్జిగ మొబైల్ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజా శ్రేయస్సు కోసం అలాగే సేవా కార్యక్రమంలో ముందు ఉంటుంది అన్నారు. అదే మీరు అధికారం ఇస్తే ఇంకా ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని సత్యనారాయణ తెలియజేసారు. ఒక్క అవకాశం ఇస్తే మార్పు తెచ్చి చూపిస్తామని అనుశ్రీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్, ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పైడిరాజు, నల్లంశెట్టి వీరబాబు, కార్యదర్శులు అల్లాటి రాజు, గుణ్ణం శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శి కెల్లా జయలక్ష్మి, దేవకివాడ చక్రపాణి, రాష్ట్ర ప్రధాన చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి ఏడిద బాబి జనసేన యువ నాయకులు బయ్యపునీడి సూర్య, మరియు 28వ వార్డు జనసైనికులు విక్టరీ వాసు, పదవ వార్డ్ భారతి, మంచాలు సునీల్, మానే ఆది బాబు, వెంకటేష్ దుర్గాప్రసాద్, ఏడి ప్రసాద్, ప్రేమ్ కుమార్ దుర్గాప్రసాద్ ఏసు కుమార్ మరియు తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో శ్రీమతి డొక్కా సీతమ్మ ఆహారనిధి కార్యక్రమం

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, దేవరపల్లి మండలంలో దేవరపల్లి బస్టాండ్ ఆవరణ వద్ద మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ ఆహార నిధి కార్యక్రమం అతి భారీగా జరుపబడింది. మాడుగుల నియోజకవర్గంలో మాడుగుల నియోజకవర్గ నాయకులు రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ ఒక్కో వారం ఒక్కో మండలంలో ఈ యొక్క కార్యక్రమం జరుగుతుందని ప్రతినెల మూడవ వారం ఈ యొక్క కార్యక్రమం దేవరపల్లి మండలంలో జరగుతుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవరపల్లి మండల జనసేన నాయకులు గుర్రపుట్టి రామ్మూర్తి నాయుడు కుమార హేమంత్ కుమార్ సూరిబాబు భాస్కరరావు శివ దుర్గారావు, కే కోటపాడు మండల నాయకులు కుంచా అంజిబాబు మరియు మాడుగుల నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

కూకట్పల్లి జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్నిన్యూస్:కూకట్పల్లి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మంగళవారం సమావేశమవడం జరిగింది. నియోజకవర్గంలోని సమస్యల గురించి మరియు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

మాధవరెడ్డి ఐ.పి.సికి శుభాభినందనలు తెలిపిన పత్తి చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాకు నూతనంగా నియామకమైన జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి ఐ.పి.సిని జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శ పత్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేసి జిల్లాలో మరియు పుట్టపర్తి నియోజకవర శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. అదేవిధంగా అడిషనల్ ఎస్పీ కె.వి. ఆర్.కె ప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

జనసేన పోరాటంతో డంపింగ్ యార్డ్ తరలింపు

శతఘ్ని న్యూస్: విసన్నపేట బస్టాండ్ సమీపంలో దశాబ్దాల కాలం పాటు ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలని జనసేన పార్టీ తరపున కొద్దిరోజులుగా పోరాటం చేస్తున్న విహయం అందరికీ విదితమే. ఈ ఆదివారం కూడా జిల్లా నాయకులు ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, మండల అధ్యక్షులు షేక్ యాసిన్, మండల నాయకులు అధికారులు మీద డంపింగా యార్డ్ గురించి ఘాటుగా విమర్శలు చేసారు. డంపింగ్ యార్డు సమస్యపై విస్సన్నపేట రెవిన్యూ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు నూజివీడు రాణి కళ్యాణ మండపం ఎదురుగా రెవెన్యూ వారు చూపిన ప్రభుత్వ స్థలంలో తరలించారు.. ఇకపై గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని బస్టాండ్ వద్ద కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఎంపీడీవో ఎస్ వెంకటరమణ గ్రామపంచాయతీ ఈవో బి ఎస్ ఎస్ శ్రీనివాస్ ను ఆదేశించారు. దీంతో గ్రామ ప్రజలు ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకరించిన ఉమ్మడి కృష్ణ జిల్లా ఉప అధ్యక్షులు బోలియా శెట్టి శ్రీకాంత్ కు మండల అధ్యక్షులు షేక్ యాసీన్, ఉపాధ్యక్షులు తేజ, ఉపాధ్యక్షులు అడపా శ్రీను, ప్రధాకర్యదర్శి మహేష్, ప్రధాకర్యదర్శి కస్తూరి సీతార తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 ఏప్రిల్ 2023



వికలాంగుల హక్కుల పోరాట సమితికి జనసేన అండగా ఉంటుంది: డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

శతఘ్ని న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి నెంబర్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. వికలాంగుల పెన్షన్ 6000 పెరగాలన్నా, వికలాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలన్నా, అన్ని రకాల వికలాంగుల జాబ్ రోస్టర్ పాయింట్లు 10 లోపు జరగాలన్న రాక్షస మనసు ఉన్నటువంటి వైసీపీ నాయకులను ఎన్నుకోవడం కాదు, పెద్ద మనసున్న మహారాజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజు అవ్వాలి, అటువంటి నాయకుడు పవన్ కళ్యాణ్, పవన్ కళ్యాణ్ వస్తే మీ సమస్యలన్నీ కూడా ముందడుగు వేస్తారని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న 300 మందికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వికలాంగుల హక్కుల పోరాట సమితికి అన్ని సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

సర్వేపల్లిలో 7వ రోజు జనంకోసం జనసేన

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లిగూడూరు మండలం, నరుకూరు పంచాయతీ కాలువ గట్టు సంగం నందు 7వ రోజు బుధవారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా ఇప్పటికీ సొంత ఇల్లు, సరైన వసతులు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అందులో అట్టడుగున్న ఉన్న గిరిజనులు ఉన్నారు. వారికి కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేదు. అలాంటి పరిస్థితులలో గిరిజనులు ఉంటే ప్రభుత్వాలు మారిన పాలకులు మాత్రం వారి జీవితాలలో మాత్రం వెలుగులు నింపిన పరిస్థితులు లేవు. ఇప్పటికీ కాలువ గట్ల మీద, గుట్టల మీద, చెట్ల కింద నివాసం ఉంటున్నారంటే అంబేద్కర్ గారి రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది. మరి పేదల ఇల్లు కట్టిస్తామని నా మాటలు శుద్ధ మూటలుగా మిగులుతున్నాయి. కానీ ఇప్పటివరకు పేదలకు పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మించిన దాఖలు లేవు. అయితే కాలువ గట్టున నివాసం ఉంటున్న గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వాళ్లకి ఇళ్ల స్థలాలు ఇచ్చేమని చెప్పి చెప్పారు. కానీ అవి పెండింగ్లో ఉన్న భూములను ఇళ్ల స్థలాలుగా ఇచ్చి ఆశ చూపించి కోర్టులో పెండింగ్లో ఉంది అని చెప్పి చెప్పడం చాలా సిగ్గుతో కూడినటువంటి విషయం. ప్రభుత్వం ఇకనైనా సరే కళ్ళు తెరిచి ఏదైతే ఈ కాలువ గట్టు నివాసం ఉంటున్న పేద గిరిజనులకి ఉండటానికి సొంత ఇల్లును నిర్మించి ఇవ్వాలని చెప్పి మేము జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, విజయ్, ప్రేమ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

వద్దిపర్రులో రెండవరోజు జనం చెంతకు జనసేన

శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం, పోడూరు మండలం, వద్దిపర్రు గ్రామంలో జనం చెంతకు జనసేన రెండవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమం వల్ల ప్రజల్లో తిరుగుబాటుతనాన్ని, అలాగే వాళ్లు పడుతున్న సమస్యలను, తెలుసుకుంటూ ఈ రాష్ట్ర అవినీతి పరిపాలనని అడ్డుగట్టు వేయడానికి ఒక్క జనసేన పార్టీతోనే సాధ్యమవుతుంది అని మండల అధ్యక్షులు పితాని వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన సిద్ధాంతాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అర్ధమయ్యేలా వివరిస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రచురించిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

చిరు పవన్ సేవాసమితి ద్వారా వాటర్ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు తాలుకా సినియర్ మెగా అభిమాన నాయకులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుండాబత్తుల తాతాజీ ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేన పార్టీ చిరు పవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా బుధవారం అంతర్వేది ఏటిగట్టు ప్రాంత ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతుంటే వారికి జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగింది.

నాగబాబుకి శుభాకాంక్షలు తెలిపిన దారం అనిత, హరిప్రసాద్

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగబాబుని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు జనసేన నాయకులు దారం హరిప్రసాద్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

క్రీడాకారుల సౌకర్యార్ధం గ్రౌండ్ ను శుభ్రం చేయించిన దల్లి గోవింద్ రెడ్డి

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజవర్గం, 64వ వార్డు గంగవరం గ్రామం, బడి వారి వీధి, 7 స్టార్ స్పోర్ట్స్ యూత్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రౌండ్ మొత్తం చాలా కంచి తుప్పలు, చెత్త బాగా పెరిగిపోయిందని.. క్రీడాకారులకు, మరియు వాకింగ్ చేసే వ్యక్తులకు ఇబ్బంది అవుతుందని 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి కి విన్నవించుకున్నారు. ఈ సమస్యపై ఆయన స్పందిస్తూ తక్షణమే జివిఎంసి నుండి జెసిబి ని తెప్పించి గ్రౌండ్ శుభ్రం చేయించారు. ఈ సనదర్భంగా 7 స్టార్ స్పోర్ట్స్ యూత్ సభ్యులు గోవింద్ రెడ్డికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెగా నూకరాజు, దాసు, ఆది, మహేష్, దేవుడు, చిన్న, బాపూజీ, నవీను, నర్సింగ్ రావు, ప్రసాద్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి చోడిపిల్లి ముసలయ్య చేశారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 20 ఏప్రిల్ 2023



కన్నా ఆశ్రయ ఫౌండేషన్ సందర్శించిన గురుదత్ ప్రసాద్

శతఘ్ని న్యూస్: రాజనగరం, కోరుకొండ మండలం, మధురపూడి ఎయిర్పోర్ట్ దగ్గర్లో మానసికంగా ఎదుగుదలని నోచుకోని పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌండేషన్. ఒక స్పెషల్ చైల్డ్ కి తల్లి, బ్యాంకు ఉద్యోగి, ఒక పక్క ఉద్యోగ బాధ్యతలు మరోపక్క పరిపక్వత లేని బిడ్డ ఈ రెండింటి నడుమ ఎంతో ఓర్పుతో అటు ఉద్యోగాన్ని ఇటు బిడ్డని బాలన్స్ చేసిన సహనం. తన బిడ్డలా ఉన్న ఎంతోమంది స్పెషల్ చిల్డ్రన్ కోసం ఆలోచించి తన సొంత నిధులతో ఒక ఆశ్రమాన్ని ఏర్పరచి గత రెండు దశాబ్దాలుగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికి ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఇప్పటికీ 80 మంది పిల్లలతో ఆశ్రమాన్ని నడపడం ఎంతో మందికి ఆదర్శప్రాయం. రాజనగరం నియోజకవర్గం ఇంచార్జ్ మేడ గురుదత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప కన్నా ఆశ్రయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి గండి శకుంతల దేవి ఆహ్వానం మేరకు కన్నా ఆశ్రయ ఫౌండేషన్ సందర్శించడం జరిగింది. గత రెండు దశాబ్దాలుగా తమ సొంత నిధులతో ఒక ప్రణాళికా బద్దంగా ఎంతో సేవా స్ఫూర్తితో ఆశ్రమాన్ని నిర్వహిస్తూ ఎంతోమంది మానసిక పరిపక్వాత లేని పిల్లలని తీర్చిదిద్దుతున్నందుకు శకుంతలని ఆమె కుటుంబాన్ని మేడ గురుదత్ అభినందించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి, తూర్పుగోనుగూడెం & పరిజల్లిపేట జనసేన పార్టీ ఎంపిటిస్ పల్లా నాగు, మన్య శ్రీను, రాజానగరం నియోజకవర్గం వీరమహిళ కామిశెట్టి హిమశ్రీ, రాజానగరం మండల యూత్ ఐకాన్ పల్లా హేమంత్, చల్లా ప్రసాద్, వల్లేపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చింతాలమ్మతల్లి మహాన్నదానానికి విరాళమందించిన గురుదత్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కలవచర్ల గ్రామ దేవత శ్రీ చింతలమ్మా తల్లి వారి మహా అన్నదానంలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ పాల్గొని రుపాయలు 5000/– విరాళమివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి, తూర్పుగోనుగూడెం & పరిజల్లిపేట జనసేన పార్టీ ఎంపిటిసి పల్లా నాగు, మన్య శ్రీను, రాజానగరం నియోజకవర్గం వీరమహిళ కామిశెట్టి హిమశ్రీ, రాజానగరం మండల యూత్ ఐకాన్ పల్లా హేమంత్ కలవచర్ల గ్రామ పెద్దలు, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గురుదత్ ఆధ్వర్యంలో జామియా మసీదులో ఇఫ్తార్ విందు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, రాజానగరం గ్రామంలో జామియా మసీద్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 200 మంది ముస్లిం సోదరాలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ & ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ వారితో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మైరెడ్డి గంగాధర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ & ముస్లిం సోదరుడు జమాల్ హాలీ (సోను), ఐటి కో–ఆర్డినేటర్ వెంటపాటి రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర, గట్టి రాంబాబు, రాజానగరం మండల జనసేన పార్టీ యువత అధ్యక్షులు పుత్సల సాయి, రాజానగరం మండల యూత్ ఐకాన్ పల్లా హేమంత్, రాజానగరం గ్రామ సీనియర్ జనసేన పార్టీ యువ నాయకులు బసిర్, శివ, గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నాగబాబుకి శుభాకాంక్షలు తెలిపిన లింగోలు పండు, నాగ మానస

శతఘ్ని న్యూస్: హైదరాబాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొణిదల నాగబాబుని హైదరాబాద్ లో అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొప్పుల నాగ మానస మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

కలువాయి జనసేన ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా

శతఘ్ని న్యూస్: వెంకటగిరి నియోజకవర్గం, కలువాయి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు పాటిస్తూ.. భగవంతుని ప్రార్ధనలు చేస్తూ.. నెలరోజులు కొనసాగే ఉపవాసాల ప్రక్రియకు ముస్లిం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, పేద ముస్లింల కళ్ళల్లో ఆనందం నింపాలని కలువాయి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారికి బుధవారం రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో జనసైనికులు ఎప్పుడు సేవా కార్యక్రమాలు చేస్తారని, 50 మంది పేద ముస్లిం కుటుంబాలను గుర్తించి వారికి కలువాయి మండల జనసైనికులు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందించడం జరిగిందని తెలియజేసారు. మతాలను గౌరవించే నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడల్లో ముందుకు పోతూ.. సేవలందించడానికి జనసైనికులు ఎప్పుడూ ముందుంటారని మసీదు కమిటీ సభ్యులు నూరిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకు రామకిషోర్, నరేష్, శ్రీరామ్ వెంకటపతి, శ్రీరామ్ మనోహర్, భువన్, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

4వ రోజు జనవాణి – జన చైతన్య యాత్ర

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండలం, కొత్తూరు గ్రామంలో బోడసింగి రామకృష్ణ, తవిటినాయడు గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో 4 వ రోజు జనవాణి – జన చైతన్య యాత్రలో భాగంగా కొత్తూరు గ్రామంలో ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను, మేనిఫెస్టో తీసుకెళ్లడం జరిగింది. మరియు ముఖ్యంగా రైతులకు రుణమాఫీ కల్పించమని, ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న నిరుద్యోగులు, ఉపాధి లేక కొందరు కుటుంబాన్ని వదిలి వేరే రాష్ట్రాలకు జిల్లాలకు తరలి వెళ్తున్నారు దీని పరిష్కరించమని గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలియపరిచారు. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించింది ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుంది గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ తరపున కృతజ్ఞతలు ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి నియోజకవర్గం జనసైనికులు పెద్ది వెంకటేష్ , బోడసింగి రామకృష్ణ, అగురు వినోద్ కుమార్, గేడ్డి గొల్లబాబు, చందక బాలకృష్ణ, బాకూరి శ్రీను, పైడితల్లి, పైల ధనుంజయ, పంటల సత్యన్నారాయణ, మన్నెపూరి గణపతి, శంకర్, ఆకుల సత్య, గొర్లె రమణ, మీసాల రాంబాబు, మండాది రాంబాబు మరియు జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 20 ఏప్రిల్ 2023

మంత్రి జోగి రమేష్ పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డ రెడ్డి అప్పల నాయుడు

శతఘ్ని న్యూస్: ఏలూరు: హౌసింగ్ మంత్రి జోగి రమేష్ పై ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నిన్న ఒక పనికిమాలిన హౌసింగ్ మంత్రి ఏలూరు రావడం జరిగింది.. గత నాలుగు సంవత్సరాలుగా వారు ప్రజలకు ఇస్తామన్నా ఇల్లు నిర్మాణం ఎంతవరకు పూర్తి అయ్యాయో తెలుసు కోవడానికి వేలవేల పోతున్న హౌసింగ్ కాలనీ పరిశీలించడానికి హౌసింగ్ మినిస్టర్ జోగి రమేష్ రావడం జరిగింది.. అలా ఉండగా దాంట్లో కొన్ని పనికిమాలిన మాటలు పనికిమాలిన వాగుడు వాగడం తప్ప వారు చేసింది ఏమీ లేదు.. మీరు వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా కూడా టిక్కో ఇల్లు పూర్తయిపోయినా పేద ప్రజలకు ఇవ్వకుండా వారిని మోసం చేసి వారివద్ద లక్షలాది రూపాయలు మున్సిపల్ కమిషనర్కి డిడిలు తీసిన పరిస్థితి ఉన్నప్పుడు కూడా వారికి అవి అందించకుండా ఇప్పుడు ఏదో అట్టహాసంగా జగనన్న కాలనీలో తిరిగి ప్రజలను మభ్యపెట్టడానికి నిన్న ఒక ట్రాన్స్ఫార్మర్ ఓపెనింగ్ కి వచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారిపై అవాకులు చవాకులు పేలడం సరైన విధానం కాదని చెప్పి, ఫ్రెండ్లీ మ్యాచ్ తెలంగాణకి మాకు అని చెప్పి గత 2019 ఎలక్షన్ లో ఫ్రెండ్లీ మ్యాచ్ అని చెప్పేసి వేలకోట్ల రూపాయలు కేసీఆర్ దగ్గర దండుకొని ఆరోజు గెలిచినటువంటి పరిస్థితి చూసాం.. పనికిమాలిన మంత్రులకి పనికిమాలిన ఎమ్మెల్యేలకు అడ్రస్ లు కావాలి గాని ఆధార్ కార్డులు అవసరం లేదా??.. భారతదేశంలో ఒక చరిష్మా ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ గారికి ఆధార్ కార్డు అడ్రస్ అనేది అవసరం లేదననే ఇంగిత జ్ఞానం ఈ పనికిమాలిన మంత్రికి తెలియకపోవడం గమనార్హం. నిన్న ఆయన వచ్చినా పని ఏంటో కూడా ఆయనకి తెలియదు.. ఈ నాలుగు సంవత్సరాలు ఏ మంత్రి ఏ పని చెయ్యాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నాడు.. హౌసింగ్ లోన్లు వచ్చినటువంటి వారి యొక్క పరిస్థితి ని వసంత కృష్ణ ప్రసాద్ అడిగితే మీరు ఎంత పని వాడో అనేది అక్కడ తెలుస్తుంది.. ఇదివరకు మా ఆంధ్రప్రదేశ్ రండి మా సచివాలయాలు చూడండి.. మా రైతు భరోసా కేంద్రాలు చూడండి అని చెప్పి రైతు భరోసా కేంద్రాలు, మరియు ఆరోగ్య కేంద్రాలు ఏ విధంగా ఉన్నాయో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా చూస్తూనే ఉన్నారు.. సచివాలయాలు చూస్తే ఈరోజు పంచాయతీలు మున్సిపల్ కార్యాలయాలు నిర్వీర్యం చేసి కేవలం సచివాలయాలని ప్రేకలాపాలుగా నిలిపిన చరిత్ర ఈ క్రిమినల్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మీద ఉంది.. మరి ఏలూరులో చూస్తే ఇక్కడ దాదాపుగా 6000 మంది దగ్గర డబ్బులు కట్టించుకొని ఎక్కువ నగదు కట్టించుకునే 50,000 60,000 లక్ష రూపాయలు పేరుతో డిడి తీయించుకొని ఎమ్మెల్యేలు మంత్రులు ఏం ఉద్ధరిద్దాం అని ప్రజల దగ్గరికి వెళ్తున్నారు.. పవన్ కళ్యాణ్ గారిపై సినిమా గ్యాప్ లో వీసా తీసుకొని విజిట్ చేయడానికి వస్తాడని అని చెప్పి రాబోయే ఎలక్షన్లలో ఎవరు వీసా తీసుకుంటారో..?, ఎవరికి అడ్రస్ గల్లంతు అవుతుందో? ఎంతమందిని రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపిస్తారో? ఎంతమంది జైలు పోతారో..? అనే విషయం మీ అందరికి తెలుసు కదా ఇప్పటికే అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి జైలుకు వెళ్లారు.. మీ నాయకులు కానీ ఎంపీలు కానీ అదేవిధంగా మీ ముఖ్యమంత్రి కూడా 16 నెలలు జైల్లో చిప్ప కూడు తిని వచ్చాడు.. మీరందరూ కూడా అదే బాపతికి చెందినవారు.. ఎటువంటి అవినీతి మచ్చ లేనటువంటి పవన్ కళ్యాణ్ గారు నీలాంటి పోరంబోకులకు భయపడే వ్యక్తి కాదు..ఈరోజు ఏలూరులో ఉన్నటువంటి శాసనసభ్యుడు ఈ నాలుగు సంవత్సరాలు ఏం అభివృద్ధి చేశారో మాకు తెలియదు గానీ కనీసం ఇక్కడ కట్టినటువంటి టిట్కో ఇల్లు ఇప్పించలేనటువంటి ఇలాంటి అసమర్ధ ఎమ్మెల్యేలను ఎన్నుకున్నటువంటి ప్రజల బాధపడుతున్నారు.. ఈరోజు 26వేల ఇల్లు ఇచ్చారని ఏలూరు నియోజకవర్గంలో చూసుకుంటే 35 వేల రూపాయలు బలవంతంగా మహిళ ఖాతాల్లోనుంచి లాగి లక్ష 80 వేల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ వేస్తున్నటువంటి నిధులతో కనీసం పూర్తిస్థాయి ఇల్లను నిర్మాణం చేయలేకపోయారు.. కేవలం బేస్మెంట్లు వేసి పరిమితం చేసారు.. 2600 బేస్మెంట్ కూడా లేనటువంటి ఈ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బిజెపి కాలు పట్టుకుంటారు.. నిన్నే మీ సీ.ఎస్ మీటింగ్ పెట్టి చెప్పింది విద్యా జీవన డబ్బులు ఇవ్వడానికి నిధులు లేక ఆర్థిక శాఖ విలవిలాడుతా ఉంది.. దానికోసమే వాయిదా వేసాము.. అని అదేవిధంగా మార్చి నెలలో ఎంప్లాయిస్ యొక్క జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం వద్ద ఖజానా లేదు. అందుకని ఎప్పుడు ఇస్తామో చెప్పలేము. కానీ మా ముఖ్యమంత్రి గారు కూడా లండన్ కి వెళ్లాల్సిన కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసుకుని ఢిల్లీకి వెళ్లారు. అవినాష్ రెడ్డి కేసులు కోసం ఢిల్లీ వెళ్తున్నారు.. ఇటువంటి పనికిమాలిన పనులు మానేసి ప్రజ ధనంతో మీరు కులుకుతున్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు గానీ ప్రజలకు ఏం చేయాలి..? ఈరోజు జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్నయ్యే మాకు దిక్కు స్టిక్కర్లు అంటించుకున్నటువంటి మీ దిక్కుమాలిన ప్రభుత్వం.. మీ దిక్కుమాలిన నిర్ణయాలు.. మీ పనికిమాలిన ఆలోచనలు.. ఈ ఐదున్నర కోట్ల మంది ప్రజల జీవితాన్ని నాశనం చేస్తున్నాయి. అయినా మీకు ఇంకా బుద్ధి లేకుండా జనాల్లో ఏదో ఘనకార్యం చేసినట్లు సన్మానాలు చేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని చెబుతున్నాడు ఏంటంటే డిసెంబర్ నెలలో కలుస్తాడట.. డిసెంబర్ నెలలో అన్ని ఇచ్చేస్తాడట.. అయ్యా ఆళ్ల నాని గారూ ఇప్పటివరకు మీరు చేసింది ఏమీ లేదు.. మీరు కట్టిస్తున్న ఆ టిక్కో ఇల్లు శిధిలావస్థకు చేరుతున్నాయని రెడ్డి అప్పలనాయుడు వైసీపీ ప్రభుత్వం పై విధంగా ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి ప్రసాద్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, అధికారి ప్రతినిధి అల్లు సాయి చరణ్, నాయకులు వీరంకి పండు, బొండా రాము నాయుడు, పసుపులేటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ భావాలు కలిగిన పవనన్నను గెలిపించుకుందాం – మాకినీడి శేషుకుమారి

శతఘ్ని న్యూస్: పిఠాపురం రూరల్, గోవిందరాజుపురం, జల్లూరు గ్రామం, రాష్ట్ర అభివృద్ధికై జనసేనకి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ఇంటి ఇంటికి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి మూడవ రోజు గోవిందారాజపురం, జల్లూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి కావాల్సిన కనీస వసతులు కూడా ప్రభుత్వం సమకుర్చలేకపోతుందని, తమ ప్రభుత్వం అధకారంలోకి వస్తే గ్రామానికి ఎటువంటి సమస్య ఉండకుండా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోపు సురేష్, గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, పిఠాపురం పట్టణ ప్రెసిడెంట్ బుర్రా సూర్యప్రకాశరావు, బూసాల సత్యనారాయణ, బూసాల శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, కాటంరెడ్డి మణికంఠ,చింతల అప్పలరాజు, ఇరోతు సత్యనారాయణ, కాళ్ల రాజు, భోదిరెడ్డి భీమరాజు, దేశిరెడ్డి సతీష్, కంద సోమరాజు, గొల్లపల్లి గంగ, గోవిందరాజుపురం జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణలో డాక్టర్ కందుల సేవా కార్యక్రమాలు

శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గంలో నియోజకవర్గ జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలోని పలు వార్డులలో ఆయన ఈసేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. బుధవారం ఉదయం 35వ వార్డులో నవ వధువు జయంతికి తల్లిదండ్రులు అక్కమ్మ, సోలాపూర్ సమక్షంలో బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలను అందజేశారు. అలాగే 33వ వార్డు కుమ్మరి వీధిలో పుష్పవతి అయిన అమ్మాయి చేర్చిత కుటుంబానికి అండగా నిలిచారు. ఆమె తల్లిదండ్రులు లక్ష్మి, కృష్ణలకు సాయం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పట్టు బట్టలను అందజేశారు. ఇలా నియోజకవర్గంలో నిరంతరం ఆయన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ తాను సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ లక్ష్యంగా తాను ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, త్రినాధ్, రఘు, తరుణ్, ప్రవీణ్, శ్రీను, గాజుల శ్రీను, మంగ, అరుణ, లలిత, రాజేశ్వరి, హేమ, వెంకట, కుమారి తదితరులు పాల్గొన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023



వైఎస్సార్ కాలనీలో ఇంటింటా జనసేన

శతఘ్ని న్యూస్: అనంతపురం నియోజకవర్గం, అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇంటింటా జనసేన" కార్యక్రమంలో భాగంగా బుధవారం వైఎస్సార్ కాలనీ నందు అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. జనసేన సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, మురళీకృష్ణ, దేవరాయల విజయ్, వినోదం లోకేష్, భవాని నగర్ మంజునాథ్, బాల కార్తీక్, సాయి, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ , ప్రసన్న నాయక్ , రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మత్స్యకారులకు మద్దతు తెలిపిన కాకినాడ సిటీ జనసేన

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి, జనసేన పార్టీ ముత్తా శశిధర్ సూచనలమేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య నాయకత్వంలో సముద్ర తీర ప్రాంతంలోని కుంభాభిషేకం ఏరియాలో నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలని చూసి జనసేన పార్టీ కాకినాడ సిటి శ్రేణులు స్థానిక మత్స్యకారులకు మద్దతుగా వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు. వాస్తవానికి ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి స్థానిక మత్స్యకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో అప్పటి శాశనసభ్యులు ముత్తా గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులకు అంకురార్పణ చేయడం జరిగింది. కాలక్రమంలో రాజశేఖర్ రెడ్డి దుర్మరణం, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ కానీ, తెలుగుదేశం ప్రభుత్వం కానీ దీనిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. తదనంతర పరిణామాలలో వై.సి.పి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా దివంగత రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపన చేసినా పట్టించుకోకుండా ఇప్పుడు దానిని ఇంకెవరికో కట్టబెట్టడాన్ని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య అన్నారు. తెలుగుదేశం, వై.సి.పి పార్టీలు రెండూ రాజకీయాలు చేస్తూ మత్స్యకారులకి అన్యాయం తలపెట్టడం జనసేన పార్టీ వ్యతిరేకిస్తోందని తెలిపారు. కనీసం దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మీద అభిమానం ఉంటే జగన్ అయినా ఆయన తనతండ్రి వేసిన శిలాఫలకానికి గౌరవం ఇచ్చి పనులు పూర్తిచేసి ఆయన గౌరవం నిలబెట్టాలిసిందిగా డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, కాకినాడ సిటి ఆర్గనైజర్ మద్దు విజయ్ కుమార్, దుమ్ములపేట జనసేన నాయకులు పేర్ల అమర్నాధ్, మోసా ఏసేబు, వీరబాబు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 20 ఏప్రిల్ 2023



జనసేనతో నా ప్రయాణం ...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

మండపేటలో పుట్టి, విశాఖలో పెరిగి క్రికెట్ ను కెరీర్ గా ఎంచుకుని కెన్యాలో తన అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ క్రికెట్ లో ఎంతో రాణించి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, ఆల్ రౌండర్ గా ఎన్నో అవార్డులని కైవసం చేసుకుని కెన్యాలో స్థిరపడి, భారతదేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు కెన్యా పౌరసత్వాన్ని తీసుకోకుండా, కెన్యాలో పలు వ్యాపారాలు చేస్తూ ఇటీవల "యంగెస్ట్ సీఈఓ" అవార్డును కైవసం చేసుకుని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్ళేందుకు నిత్యం కృషి చేస్తూ... ఎన్నికల సమయంలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నియోజకవర్గ జనసైనికులకు నిత్యం అందుబాటులో ఉంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయాలని అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి, ఎన్నారై జనసేన నాయకులు, జేఎస్పి గ్లోబల్ టీం సభ్యులు మరియు శతఘ్ని న్యూస్ డైరెక్టర్లలో ఒకరైన "ప్రవీణ్ కుమార్ మొగసాటి" గారితో ఈనాటి "జనసేనతో నా ప్రయాణం".

శతఘ్నిన్యూస్: నమస్కారం ప్రవీణ్ గారు..! ముందుగా మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

ప్రవీణ్ కుమార్: నమస్కారం అండి, థాంక్యు. మా కుటుంబ నేపథ్యం అంటే, మా నాన్నగారు క్లాస్ 1 కాంట్రాక్టర్ లా పనిచేశారు. ఆల్ ఓవర్ ఇండియాలో మా అమ్మగారు గృహిణి. మేము మొత్తం ముగ్గురం అక్క, అన్నయ్య ఇంక నేను. మా అక్క వాళ్ళు యుఎస్ లో స్థిరపడ్డారు, అన్నయ్య వాళ్ళు మాలాగే కెన్యాలో స్థిరపడ్డారు. భార్య మానస, బాబు విహాన్.

శతఘ్నిన్యూస్: క్రికెట్ ను మీ కెరీర్ గా ఎంచుకోవడానికి గల కారణాలు?

ప్రవీణ్ కుమార్: నాకు చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే ఒక పాషన్. సరిగ్గా చెప్పాలంటే పాషన్ అనేది చిన్నపదం, పిచ్చి అంటే కరెక్ట్ గా ఉంటుందేమో. నాకు ఆరేడు యేళ్ళు ఉన్నప్పటి నుంచి బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడటానికి వెళ్ళిపోయేవాడిని. అదే సమయంలో నాతో పాటు చాలా మంది ఆడేవారు. కానీ వాళ్ళు అందరు కొన్నాళ్ళకి ఆపేసారు. నేను మాత్రం ఆడటం కొనసాగించాను. నేను ఈ క్రికెట్ లోనే ఏదో సాధిస్తాను అని చిన్నప్పటి నుండి నమ్మేవాణ్ణి. ఆ నమ్మకమే ఈరోజు నన్నిలా నిలబెట్టింది అని అనుకుంటాను.

శతఘ్నిన్యూస్: ఇండియా తరపున ఆడకుండా ఇలా కెన్యా తరపున ఆడడానికి గల కారణాలు?

ప్రవీణ్ కుమార్: : ఇండియా తరపున ఆడకూడదు అని ఏమీ లేదండి. ఇండియాలో కాంపిటీషన్ ఎక్కువ, అప్పటి పరిస్థితుల్లో నాకు అవకాశాలు సరిగ్గా రాలేదు. ఇండియాలో నాలాగా క్రికెట్ అంటే పిచ్చి ఉన్న వాళ్ళు చాలా మంది ఉన్నారు. వాళ్ళ అందరినీ దాటుకుని నేను రావాలి అంటే అదృష్టంలో పాటు చాలా సపోర్ట్ అవసరం. అంటే ఆర్థికంగా, రాజకీయ పరంగా కొంత పలుకుబడి ఉండాలి అని నేను అనుకుంటాను. ఇవన్నీ లేకపోయినా నేను ఆంధ్రాజట్టుకి ఆడాను, అలాగే నేను కర్నాటక షిఫ్ట్ అయినప్పుడు ఆ జట్టు తరపున కూడా ఆడాను. తరువాత 2014లో నేను కెన్యా షిఫ్ట్ అవ్వడం జరిగింది. అక్కడ అవకాశం రావడంతో ఆ జట్టుతో ఆడుతున్నాను. ఇప్పుడు నాకు ఇండియాలో అవకాశం వస్తే అన్నీ వదిలేసి వచ్చి ఇక్కడ ఆడటానికి సిద్ధమే.

శతఘ్నిన్యూస్: మిమ్మల్ని ప్రభావితం చేసిన మర్చిపోలేని సంఘటనలు లేదా కొటేషన్స్ ఏమైనా ఉన్నాయా?

ప్రవీణ్ కుమార్: ఒక్కటి అని చెప్పలేనండి, చాలా ఉన్నాయి. నేను చాలా పుస్తకాలు చదువుతాను, అవి నన్ను చాలా ప్రభావితం చేస్తాయి. అలాగే నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు కూడా నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. వాటి వల్లే ఈరోజు నేను ఇలా ఉండటానికి కారణం అని చెప్పొచ్చు. ఇప్పటి వరకూ నేను సాధించినవి ఏవీ నాకు ఈజీగా రాలేదు, అంటే కేక్ వాక్ అంటారు కదా..! అలా కాదు నా జీవితం. నాకు ఊహ తెలిసేటప్పటికే మా నాన్నగారు వ్యాపారంలో బాగా నష్టపోయారు. పూట గడవడానికి కూడా కష్టపడ్డ రోజులున్నాయి. అలాగే నేను ప్రాక్టీసుకి వెళ్ళాలి అంటే ఎవరినైనా లిఫ్ట్ అడిగి వెళ్ళేవాడిని. కొంతమంది లిఫ్ట్ ఇవ్వకపోగా నన్ను, నా కిట్ ని చూసి వెటకారంగా నవ్వేవారు. కొన్నిసార్లు ప్రాక్టీసుకి లేట్ అయిపోతుంది అని నడుచుకుంటూ వెళ్ళి ఇంటికి నడుచుకుంటూ వచ్చిన రోజులు కుడా ఉన్నాయి. ఒక్కోసారి వర్షంలో తడుచుకుంటూ ఇంటికి నడుచుకుంటూ వచ్చేవాడిని. బయట వాళ్ళే కాదు మా బంధువుల్లో కూడా చాలా మంది చాలా మాటలు అనేవాళ్ళు. ఈ క్రికెట్లు మనకి ఎందుకు ఏదైనా ఉద్యోగం చెసుకోవచ్చుగా అనేవాళ్ళు. సరే అని కొన్నాళ్ళ తర్వాత హైదరాబాద్ వెళ్ళాను. రకరకాల ఉద్యోగాలు చేశాను, కొంతమంది అయితే జీతం కుడా ఇవ్వలేదు. అలాంటి సందర్భాల్లో రెండు పూటలా బన్ తిని ఉండేవాడిని. 6 నెలలు ఎంజిబియస్ బస్ స్టాండ్ లోనే ఉన్నాను, అక్కడ నుంచీ కేపిహెచ్బి వరకూ నడుచుకుంటూ వెళ్ళేవాడిని. ఇలా ఒక్కటి కాదు చాలా ఉన్నాయి. ఈరోజు నేను ఉన్న స్థితి ఇట్స్ నాట్ ఏ ఓవర్ నైట్ సక్సస్.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV



గురువారం, 20 ఏప్రిల్ 2023

అందుకే ఇప్పుడు ఎవరైనా బాగా కష్టపడేవాళ్ళు సాయంకోసం వస్తే నాకు తోచింది చేస్తాను. కానీ అప్పుడు అలా అన్న వాళ్ళే ఇప్పుడు సాయం కోసం నా దగ్గరకి వస్తున్నారు, వాళ్ళ పిల్లలకి కష్టపడితే ఏదైనా సాధించొచ్చు అని నన్ను ఒక ఉదాహరణగా చూపిస్తున్నారు.

శతఘ్నిన్యూస్: మీ కెరీర్లో మిమ్మల్ని ప్రభావితం చేసిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? ఉంటే ఏ విధంగా ప్రభావితం చేసారు?

ప్రవీణ్ కుమార్: బేసికల్లీ చిన్నప్పటి నుండి నా మీద నాకు నమ్మకం ఎక్కువ, అందుకే నా చేతిమీద సెల్ఫ్ బిలీఫ్ అని టాటూ వేయించుకున్నాను. అంటే ఎవరైనా ఏదైనా చేస్తే అది మనం ఎందుకు చేయలేము అని అనుకునే విధానం. క్రికెట్ పరంగా చాలా మంది జీవితాలని చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఒక్కరి పేరు చెప్పడం కష్టం. కానీ బయట నేను ఆదే విధానం చూసి నన్ను మొదట గుర్తించింది మాత్రం మా కోచ్ బీఆర్ శ్రీనివాస్ గారు. ఆయన ఎప్పుడూ నువ్వు మంచి క్రికెటర్ అవుతావు అనేవారు. ఆయన, ఇంకా జయకృష్ణ గారు, వీళ్ళ ఇద్దరు ఇచ్చిన ప్రోత్సాహం వల్లే క్రికెట్ లో ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానని నేను నమ్ముతాను.



శతఘ్నిన్యూస్: మీరు ఏవో పుస్తకాలు కూడా రాస్తారు అని విన్నాము. ఆ పుస్తకాలు సందేశాత్మకమైనవా? పుస్తకాలు రాయడానికి మిమ్మల్ని ప్రభావితం చేసిన అంశాలు ఏమైనా ఉన్నాయా?

ప్రవీణ్ కుమార్: పుస్తకాలు కాదండి. అవి కొన్ని మోటివేషనల్ కొటేషన్స్. నాకు ఎప్పుడైనా మంచి మాట విన్నా, నాకు అనిపించినా వెంటనే ఒక పుస్తకంలో రాసే అలవాటు. అవి వేరే వాళ్ళకి ఇవ్వడానికి కుడా కాదు, నాకు ఎప్పుడైనా మోటివేషన్ కావాలి అనిపించినపుడు ఒకసారి చదువుకుంటాను. అందుకే వాటిని ప్రింట్ చేసే ఉద్దేశం కుడా నాకు లేదు. నేను ఎవరి మీదా బలవంతంగా రుద్దను కుడా. నాకు తెలిసిన ఒకరు, ఇద్దరు ఆ పుస్తకం చదివి వాళ్ళకి ఉపయోగపడితే చాలు అనుకుంటాను.

శతఘ్నిన్యూస్: మీరు కెన్యా వెళ్ళాల్సిన కారణం ఏంటి? మీ కంపెనీ ఎలా ప్రారంభించారు?

ప్రవీణ్ కుమార్: నేను ఆంధ్ర టీంకి ఆడుతున్నప్పుడు, సరైన అవకాశాలు లేవని ఇప్పటి ప్రస్తుత యు.ఎస్ కోచ్ అయిన జె.యస్ అరుణ్ కుమార్ గారు నన్ను బెంగుళూరు రమ్మన్నారు. అక్కడ కొన్నాళ్ళు ఆ టీంకి ఆడాను, కెప్టెన్ గా కుడా చేశాను. ఇప్పటి చాలా మంది ఇంటెర్నేషనల్ ప్లేయర్స్ తో ఆడాను. అప్పుడు నా ఆటతీరుని గమనించిన కెన్యా అసోసియేషన్ మెంబర్ నన్ను అప్రోచ్ అయ్యారు. అక్కడి టీంకి అప్లై చేయమని ప్రోత్సహించారు. అలా కెన్యా రావడం జరిగింది. కాని ఇక్కడ ఒక రూల్ ఉంది, అదేంటంటే ఇక్కడ పని చేసే వాళ్ళే ఈ దేశం తరపున క్రికెట్ ఆడాలి. అప్పుడు ఇక్కడ ట్రైడెంట్ ఇన్సురెన్స్ కంపెనీలో జనరల్ మేనేజర్ లా తీసుకున్నారు. తర్వాత ఇక్కడ సూపర్ లీగ్స్ ఆడటం మొదలు పెట్టాను. అలా నెమ్మదిగా నా సొంత కంపెనీ మొదలు పెట్టాను.

శతఘ్నిన్యూస్: ఇపుడు మీరు క్రికెట్ ఆడుతున్నారా? లేక వ్యాపారం చూసుకుంటున్నారా?

ప్రవీణ్ కుమార్: రెండు చేస్తున్నానండి. అంటే క్రికెట్ ఆడుతూ వ్యాపారం చేస్తున్నాను. పాలసీ మార్ట్ ఇన్సూరెన్స్ కంపెనీ నేనే సొంతంగా స్టార్ట్ చేసాను. నేనే ఫుండర్ అండ్ సిఈఓ గా ఉన్నాను. నా దగ్గర కొంతమంది స్టాఫ్ పని చేస్తున్నాను. సోమవారం నుండి శుక్రవారం వారకు వ్యాపారం చూసుకుంటూ శని, ఆదివారాలలో క్రికెట్ ఆడ్తుంటాను. అలా రెంటిని మేనేజ్ చేస్తున్నాను.

శతఘ్నిన్యూస్: ఇటీవల యంగెస్ట్ సిఈఓ అవార్డును తీసుకున్నారు కదా ఆ సమయంలో మీ భావాలు చెప్పగలరు?

ప్రవీణ్ కుమార్: : ఇది అసలు నేను ఊహించలేదు. ఇక్కడ ప్రతి సంవత్సరం డెలాయిట్ వాళ్ళు కంపెనీ యాన్యువల్ టర్నోవర్ ప్రకారం ఒక సర్వే చేస్తారు. ఆ సర్వేలో భాగంగా నన్ను ఒకసారి మీటింగ్ కి పిలిచారు, అక్కడ యంగెస్ట్ సీఈఓగా ప్రకటించారు. అప్పుడు కలిగిన ఆనందం ఆశ్చర్యం మాటల్లో చెప్పలేను. ఎక్కడో ఇండియాలో పుట్టిపెరిగి ఇక్కడ కెన్యాలో ఇలా అవార్డ్ తీసుకోవడం చాలా గర్వంగా ఉంది.

శతఘ్నిన్యూస్: యువత కెరీర్ ను ఎంచుకునే విషయంలో ఏ ఏ అంశాలలో జాగ్రత్తలు వహించాలి? అంటే ఏ ఫీల్డ్ తీసుకుంటే ఎదుగుదలకు అవకాశముంటుంది అని ఎలా నిర్ణయం తీసుకోవాలి?

ప్రవీణ్ కుమార్: నేను చెప్పే సమాధానం చాలా మందికి నచ్చకపోవచ్చు, కానీ చెప్తున్నాను. పిల్లలు ప్రతి ఒక్కరికి ఒక కల ఉంటుంది. పెద్దవాళ్ళు ఆ కలని గౌరవించి తగిన ప్రోత్సాహమందిస్తే వాళ్ళు కోరుకున్న గమ్యానికి చేరతారు. దానికి కొంత సమయం పట్టొచ్చు, ఇష్టంలేని పనిమీద సమయాన్ని వృధా చేసే బదులు ఇష్టమైన పని మీద సమయాన్ని వెచ్చిస్తే వాళ్ళు అనుకున్నది సాధిస్తారు. ఇది నా జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠం.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

ప్రవీణ్ కుమార్: రాజకీయాల మీద నాకు పెద్దగా అభిప్రాయం కాని ఇష్టం కాని ఏమి లేవు. 2006 – 07 సంవత్సరాల్లో పవన్ కళ్యాణ్ గారిని చాలా దగ్గర నుంచి చూశాను. ఆయన మీద చాలా అభిమానం గౌరవం ఏర్పడ్డాయి. ఆయన ఆలోచనా విధానం, ఏ స్థాయిలో ఉన్నా మనిషిని మనిషిలా చూసే ఆయనతత్వం, ఆయన సేవా గుణం నన్ను చాలా ప్రభావితం చేశాయి. ఆయన పార్టీ పెట్టినప్పుడు నా మద్దతు తెలిపాను. 2014 ఎన్నికలని నేను అంత సీరియస్ గా తీసుకోలేదు కానీ 2019 ఎన్నికలలో మాత్రం వైజాగ్ లో జనసేనకి మద్దతుగా గడప గడపా తిరిగాను. నా ప్రయాణం తొలుత పవన్ కళ్యాణ్ గారితో మొదలయ్యి ఇప్పుడు పార్టీతో కొనసాగుతుంది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 ఏప్రిల్ 2023

శతఘ్ని న్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్పూర్తి ఎవరు?
ప్రవీణ్ కుమార్: నేను ఇప్పటికీ ప్రత్యక్ష రాజకీయాలలోకి రాలేదు. సమజానికి మంచి చేద్దాం అని పవన్ కళ్యాణ్ గారు జనసేన అనే ఒక మార్గాన్ని వేసి ముందుకు సాగుతున్నారు. ఆయన భావాలను అనుసరిస్తూ ఆయన బాటలో నడుస్తున్నాను. నాకు చేతనైన సాయం చేస్తున్నాను, అంతే గానీ నాకు భవిష్యత్తులో ఏదో అధికారం ఇస్తారు అనే ఆశతో అయితే కాదు.

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?
ప్రవీణ్ కుమార్: ఇంత మంది జనసైనికులని ఒకే తాటి మీద నడిపిస్తున్నారు అంత కంటే గొప్ప నాయకత్వ లక్షణాలు ఏమి ఉంటాయండి. ఆయన ఒక సమస్య తీర్చడానికి ఒక్క అడుగు వేస్తే ఆయన వెనకాల కులాలకి, మతాలకి, ప్రాంతాలకి అతీతంగా ప్రతి ఒక్క జనసైనికుడు కదుల్తాడు. అదీ ఆయన నాయకత్వం, అదీ ఆయన మీద ప్రతీ ఒక్క జనసైనికుడికి ఉండే నమ్మకం.

శతఘ్ని న్యూస్: జనసేన సిద్ధాంతాలపై మీ అభిప్రాయం?
ప్రవీణ్ కుమార్: జనసేన పార్టీ సిద్ధాంతాలు చాలా కొత్తగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మన భారతదేశంలో ఏ రాజకీయ చరిత్రలో ఇలాంటి సిద్ధాంతాలు ఏ పార్టీకి లేవు. కులాంతర, మతాంతర విషయాలను పక్కనపెట్టి అందరిని ఏకత్రాటి మీదకు తీసుకురావడం అనేది మామూలు విషయం కాదు, అంత సులువైనది కాదు. కులాలను మతాలను కలపడానికి చాలా టైం పడుతుంది అలాంటి దానికి ఆయన కృషి చేస్తున్నారు దానికి మనం కూడా సహకరించాలి అని కోర్కుంటున్నాను.

శతఘ్ని న్యూస్: కెన్యాలో స్థిరపడిన మీరు ఆంధ్రాలో రాజకీయాలను ఏ విధంగా ప్రభావితం చేయగలరు?
ప్రవీణ్ కుమార్: మేము ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారై జనసైనికులు అందరూ సంఘటితమై ఒక్క టీమ్ గా వెళ్ళాలి అనే ముఖ్య లక్ష్యంతో ఏర్పడి "జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక" అని దాని ద్వారా నాయకులతో జూం సమావేశాలు నిర్వహిస్తూ నాయకులకు అవసరమిన విధంగా పనిచేస్తున్నాం. అంతే కాకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు సిద్ధాంతాలను ప్రజలకి తెలియజేసే విధంగా జనంలోకి జనసేన అని ఒక ప్రాజెక్ట్ చేసాం. జనసేన అధినేత పవన్ కళ్యాన్ చేసిన ప్రజలకి ఉపయోగకరమైన పనులను కొన్నిటిని తీసుకుని పోస్టర్స్ రూపంలో ప్రింట్ చేయించి 25 నియోజకవర్గాల వరకు పంపిణీ చేయడం జరిగింది. యువశక్తి కార్యక్రమానికి మా టీం తరపున రూపాయలు 1,01,116/– విరాళంగా ఇవ్వడం జరిగింది. నియోజకవర్గాలలో ఉన్న జనసైనికులకు ఫోన్ చేసి వారిని గైడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎక్కడుంటే ఏముంది మనిషి ప్రెసెన్స్ ముఖ్యం కాదు. మన మాట ముఖ్యం. ఇపుడు కమ్యూనికేషన్ చాలా సుళువయ్యింది దానిద్వారా కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నాం.

శతఘ్ని న్యూస్: రాబోయే ఎన్నికలలో ఏ పార్టీతో అయినా పొత్తు ఉంటుందా? మీరు పొత్తుతో వెళ్దామనుకుంటూన్నారా? లేక ఒంటరిగా పోటీ చేద్దామనుకుంటున్నారా? జనసేన పార్టీ ఎలా వెళ్తే బాగుంటుందని మీ అభిప్రాయం?
ప్రవీణ్ కుమార్: ఒక కుటుంబం సక్రమంగా సాగాలి అంటే ఆ కుంటుంబాన్ని నడిపే తండ్రికి తెలుసు ఏది మంచి, ఏది చెడు అని. అలాగే ఒక నాయకుడికి తెలుసు ఏ నిర్ణయం తీసుకుంటే తన సైనికులకు సరైన దిశా నిర్దేశం అవుతుంది అని. ఒకరిని మనం నమ్మినపుడు అతను తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని మనం గౌరవించాలి అలాగే నీకు మేము ఉన్నాం అని అతని వెంట నడవాలి అనేది నా అభిప్రాయం. కాస్సేపు పొత్తులు ఇవి అన్ని పక్కన పెడితే ఏ పార్టీకి లేని మైలేజ్ జనసేనకు ఉంది. ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా జనసేన సమావేశాలకు లక్షల్లో జనాలు వస్తారు. అది చూస్తే అర్ధమవుతుంది కదండి మీకు జనసేనకు ప్రజలలో ఎంత ఆదరణ ఉంది అని.

శతఘ్ని న్యూస్: మరి లక్షల్లో జనం వస్తుంటే వాటిని ఓట్లుగా ఎందుకు మలచలేకున్నారు?
ప్రవీణ్ కుమార్: ఏవండీ నేను మిమ్మల్ని ఒక్క ప్రశ్న అడుగుతాను సముద్రంలో నీటిని ప్యూరిఫై చేయగలమా..? చెయొచ్చు. చేయాలంటే టైం పడుతుంది కదా అలానే ఇది కూడా. ప్రజలు పవన్ కళ్యాణ్ గారిని గమనిస్తున్నారు. త్వరలో ఆయనపై నమ్మకం కలిగి ఓట్ల రూపంలో నమ్మకాన్ని చూపిస్తారు. ఇందులో డౌట్ లేదు.

శతఘ్ని న్యూస్: రైతు భరోసా యాత్ర కార్యక్రమంపై మీ అభిప్రాయం చెప్పండి?
ప్రవీణ్ కుమార్: రైతు భరోసా యాత్ర కార్యక్రమం చాలా పెద్ద సక్సెస్ అండి. జేబులోంచి కష్టార్జితాన్ని తీసి ఇచ్చిన నాయకుడిని ప్రపంచం మొత్తం మీద ఒక్క నాయకుడిని చూపించండి. ఈరోజుల్లో అందరూ తమ సొంత లాభాలను చూసుకుంటున్నారు తప్ప, ప్రజల గురించి ఆలోచించడం లేదు. కాని పవన్ కళ్యాణ్ గారు ఆయన సొంత డబ్బులతో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు సహాయం చేశారు. అది తన బాధ్యత అనుకున్నారు. ప్రతి ఒక్క రైతుకి నేను ఉన్నాను అనే భరోసా ఇచ్చారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 20 ఏప్రిల్ 2023



శతఘ్నిన్యూస్: దేశంలో ఏ పార్టీ చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం గురించి మీ అభిప్రాయం?

ప్రవీణ్ కుమార్: నా ఉద్దేశ్యంలో జనసేన తీసుకున్న నిర్ణయాలలో ఈ కార్యక్రమం నెంబర్ 1. ఏ రాజకీయ పార్టీ అండి పార్టీలో ఉన్న ప్రతీ సభ్యుడికి భీమా పాలసీలు కడుతున్నారు, ఆ పని ఒక్క పవన్ కళ్యాణ్ గారికే సాధ్యం. అది కూడా 20% సభ్యుల దగ్గర నుండి తీసుకుని మిగతా 80% ఆయన సొంత డబ్బులతో చేస్తున్నారు. ఈ విషయంలో మాత్రం ఆయనకి హాట్స్ ఆఫ్ అనాలి. ఈ పనులన్నీ చేసేది ఆయన దగ్గర డబ్బు ఉండి కాదు, ఒక పక్క కష్టపడుతూ తన వాళ్ళకి ఇదంతా చేస్తున్నారు. పోనీ ఆయనకి వేల కోట్లు ఉన్నాయా అంటే అది కూడా లేదు. అంతా అయన సొంత కష్టార్జితాన్ని తీసి కార్యకర్తల కోసం ఖర్చుపెడుతున్నారు.

శతఘ్నిన్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

ప్రవీణ్ కుమార్: నేను తొందర్లోనే ఇండియా వచ్చేస్తున్నాను. అందుకే కెన్యా పౌరసత్వం కూడా తీసుకోలేదు. పార్టీకి పూర్తి స్థాయిలో నా సేవలు అందించాలని అనుకుంటున్నాను. ప్రస్తుతానికి నాకున్న ఆలొచనలు, ఇండియాలో గ్రౌండ్ వర్క్ చేస్తున్నాను. నా ప్రాంతంలో ప్రజలు నా లాగా సాయం కోసం ఎదురు చూసి నిరాశ చెందకూడదు. వాళ్ళందరికి నాకు చేతనైన సాయం నేను చేయాలి. ఇప్పటికే అనేక విధాలుగా సహాయం అందిస్తున్నాను, కాని ఇక మీదట విస్తృతంగా చేయాలి అనేది నా ఆలోచన.

శతఘ్నిన్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

ప్రవీణ్ కుమార్: ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా మాకు సమ్మతమే. జనసేన గెలుపోటములకి అతీతంగా పని చేస్తుంది. మేము అధికారంలోకి వచ్చినా రాకపోయినా కష్టం అని మా గుమ్మం తొక్కిన ప్రతీ ఒక్కరికి మేము అండగా నిలబడతాము.

శతఘ్నిన్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? ఈ విషయాన్ని మీరు ఎలా అధిగమించాలని ప్రయత్నిస్తున్నారు?

ప్రవీణ్ కుమార్: జనసేనకి మీడియా సపోర్ట్ లేదనేది ఖచ్చితంగా ఒప్పుకోవాల్సిన విషయం. కానీ మా పార్టీ కి మౌత్ పబ్లిసిటీ ఎక్కువ. ప్రజలు ఎక్కువగా మేము చేసే పనుల గురించి మాట్లాడుకుంటున్నారు. ఇదంతా జరుగుతున్నా జనసేనకి మేము అనుకున్నంత రీచ్ అనేది రావడం లేదు. కొన్ని శతఘ్నిన్యుస్ లాంటి పత్రికలు ఎటువంటి లాభం ఆశించకుండా, సమాజానికి ఏదో మంచి జరుగుతుంది అని నమ్మి జనసేన పార్టి గురించి ప్రచురిస్తున్నారు. ఇలా నెమ్మదిగా మిగతా వాళ్ళు కుదా పార్టీ గురించి ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

శతఘ్నిన్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

ప్రవీణ్ కుమార్: నేను చెప్పదల్చుకున్నది ఒక్కటే అండి. మనం వింటే మర్చిపోతాం, చూస్తే గుర్తుపెట్టుకుంటాం, అదే దానిని చేస్తే మనం అర్ధం చేసుకుంటాం. కాబట్టి అందరూ విని, చూసి వదిలేయకుండా అర్ధం చేసుకుంటే మనం ఏ పార్టీతో ఉన్నా కూడా ఒక నమ్మకాన్ని ఏర్పరచుకుంటే అందరికీ బాగుంటుంది. నేను ఒక్కటే చెప్తాను అందరికీ ప్రపంచంలో అదొక మంత్రం, పెద్ద సూక్తి అదే సెల్ఫ్ బిలీఫ్. నిన్ను నువ్వు నమ్ము. అంటే నిన్ను నువ్వే నమ్మకపోతే ఎదుటివాడు ఎలా నమ్ముతాడు? పరిస్థితి ఎలా ఉన్నా నిన్ను నువ్వు నమ్ము, నీ ముందు చావు ఉన్నా సరే నిన్ను నువ్వు నమ్మితే అది నిన్ను ఎక్కడికైనా తీసుకెళ్తుంది. అలాగే నిన్ను నువ్వు ఎంత నమ్ముతున్నావో జనసేనను కూడా నమ్ము ఖచ్చితంగా జనసేన నిన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది.

మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్నిన్యూస్ టీం తరపున ధన్యవాదములు ప్రవీణ్ కుమార్ గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.